మెల్లగా లేచి డాబామీదకు వెళ్ళింది. అప్పటికే దమయంతి వడియాలన్నిటినీ పోగేస్తోంది. కస్తూరికూడా తను చెయ్యి వేసి సాయం చేయబోయింది గాని "ఇంతోటి పనిని యిద్దరు చేయాలా, అక్కర్లేదులే, నువ్వెళ్ళు. నేను చేసుకోగలను" అని చెల్లెలు అనేసరికి మారు మాటాడకుండా నిల్చుండిపోయింది.

దమయంతి వడియాలు తీసుకుని కిందకు వెళ్ళిపోయింది.

డాబామీద కస్తూరి ఒక్కర్తే వుంది.

సాయంకాలం మబ్బుతో వాతావరణం చల్లగా, ఆహ్లాదకరంగా వుంది. ఆ డాబా అంటే ఆమెకు చాలా ఇష్టం. ఆ యింట్లో ఆమె ఎక్కువగా ప్రేమించేది ఆ డాబానే. అక్కలకన్నా, చెల్లెలికన్నా, తమ్ముడికన్నా, తల్లిదండ్రులకన్నా ఆమెకు ఆ డాబా అంటేనే ఎక్కువ యిష్టం. ఆ డాబామీంచి ఆకాశంలోని అందమైన మబ్బుల్ని చూడొచ్చు. నక్షత్రాల్ని చూడొచ్చు. సంతోషం ఎక్కువైతే ఏకాంతంగా కూని రాగాలు తీసుకోవచ్చు. దుఃఖం ముంచుకొస్తే తనివితీరా ఒంటరిగా ఏడవొచ్చు. అందుకే ఆ డాబా అంటే ఆమెకు అంత యిష్టం.

కస్తూరి సన్నగా కూనిరాగాలు తీస్తోంది. సంతోషమేతప్ప సంగీతంలేని కంఠంతో, పాటలు పాడ్డం చేతకాని కస్తూరి, కూనిరాగాలు తీస్తోంది. మనసుకు రాగాలతాళ్ళు కట్టి ఆనందపు ఉయ్యాలవేసి వూపుతోంది. డాబా పిట్టగోడ దాటి, గోడపక్క బాదంచెట్టు చిటారు కొమ్మదాటి, తెల్లనిమేఘాల నల్లంచులు దాటి నీలాకాశంలోకి ఆ ఉయ్యాల ఊగుతోంది.

ఆమె అకస్మాత్తుగా కూనిరాగం ఆపేసింది.

రమణరావు నిజంగా తనని అతని హృదయసామ్రాజ్యానికి మహారాణిని చేసుకుంటాడా? తనని దేవతలా చూసుకుంటాడా? తనది

పరోక్షంగానో తెలియజేసేవున్నాను. ఈరెండు మూడేళ్ల పరిచయంలోనూ మీరు నన్ను చాలా సన్నిహితంగా పరిశీలించే వుంటారు. నా మనస్తత్వం మీకు బాగా అర్థమైవుంటుంది. నన్ను పెళ్లి చేసుకోవడానికి మీకు ఏమైనా అభ్యంతరం వుంటే చెప్పండి.''

కస్తూరి పలబారి ఒకచే దగ్గుతోంటే అతను సోడా కుర్రాడ్ని కేకేసాడు. ఆమె సోడా తాగింతర్వాత ఏం చెప్తుందా అని ఎదురు చూస్తూ కూచున్నాడు. ఆమె ఏమీ చెప్పకపోయే సరికి అతనే మళ్లీ చెప్పడం మెదలెట్టాడు.

''ఈ పెళ్లికి మొదట్లో మాయింట్లో అభ్యంతరం చెప్పినా ఒకటీ రెండేళ్లలో వాళ్లే సర్దుకుపోతారు. మావాళ్ల మనస్తత్వం నాకు బాగా తెలుసు. ఒకవేళ వాళ్లు సర్దుకుపోక పోయినా యిబ్బందేమీ లేదు. వాళ్లమీద ఆధారపడి నేనేమీ లేను. నాకాళ్లమీద నేను నిలబడ్డాను. వాళ్లు కూడా ఆర్థికంగా నామీద ఆధారపడిలేరు. ఏమంటారు, మనం వివాహం చేసుకోవడం మీకు యిష్టమేనా?''

ఆమె వెంటనే ఏం మాట్లాడలేదు. ఆ మసక వెలుతుర్లో ఆమెనే చూస్తూ మళ్లీ అదే ప్రశ్న అడిగాడు.

'' ఇష్టం లేకపోవడం అంటూ లేదనుకోండి. కాని నా పరిస్థితులే నన్నేమీ మాట్లాడ నివ్వడంలేదు. మీకు తెలీదు రమణరావుగారూ, నాకు చాలా బాధ్యతలున్నాయి'' అంది ఆమె.

''బాధ్యతలు ప్రతివారికీ వుంటాయి. ఆ బాధ్యతల పేరుతో మిమ్మల్ని మీరు కష్టపెట్టుకోవడం బావులేదు'' అన్నాడు అతను.

''అలాకాదులెండి, నా పెళ్లికీ వాటికీ సంబంధం వుంది. ఇప్పుడు నేను పెళ్లి చేసుకుంటే నా స్వార్థాన్నే చూసుకున్నదాన్నవుతానుగాని నామీద ఆశలుపెట్టుకున్న యింట్లోవాళ్ల శ్రేయస్సు ఆలోచించినదాన్ని

కలిసిపోయి మరీ సన్నగా వినిపిస్తోంది. ఉండి ఉండి తుంపర్లు అక్షింతల్లా ఎగిరొస్తున్నాయి.

ఆ కబురూ యీ కబురూ చెప్పుకుంటూ మరో అర్ధగంట కూచుని ఇంటికి వెళ్లిపోదామని బయలుదేరారు. తనరూము అక్కడికి దగ్గరే, నడిచి వెళ్లిపోతానని చెప్పి ఆమెను రిక్షా ఎక్కించి రమణ రావు ఆగిపోయాడు.

అక్కడ నుంచి అంతా పల్లమే కావడంవల్ల గాలిలో తేలి పోతున్నట్టు పోతోంది రిక్షా. ఆ రిక్షాలోని కస్తూరి మనసు కూడా అలాగే గాలిలో తేలిపోతోంది.

ఇంటిముందు రిక్షా దిగేసరికి తమ్ముడు వీధిలోనే వున్నాడు.

"సినిమాకి వెళ్లావా అక్కా ఏం సినిమాకి?" అని అడిగాడు.

"ఇప్పుడేం సినిమారా. ఇంత తొందరగా ఏం సినిమా విడిచిపెడ్తారు. పనుండి ఓ ఫ్రెండ్ దగ్గరకి వెళ్లాను" అంది కస్తూరి.

"రావడం ఆలస్యమైతే ఏ సినిమాకో వెళ్లావేమో అనుకున్నాలే" అన్నాడు అతను.

కస్తూరి ఇంట్లోకొచ్చి బట్టలు మార్చుకుందామని అవతలి గదిలోకి వెళ్లబోతోంటే "ఇవాళ మీ ఫ్రెండ్ అరుణకుమారి కనిపించిం దేమిటి? ఇంతకీ ఆ జిగురుకుమారి ఇంత తొందర్లో నిన్ను వదిలి పెట్టిందంటే ఆశ్చర్యంగానే వుందే" అంది వాళ్ల చిన్నక్క.

ఆమె నవ్వేసి గదిలోకి వెళ్లిపోయింది. తిరిగి తలుపులు తెరుచుకొని యివతలకి వచ్చేసరికి ఇంట్లోవాళ్లంతా సమావేశమైనట్టుగా నట్టింట్లో ఆమె గురించే చూస్తున్నారు.

"ఎక్కడికెళ్లావే యింతాలశ్యమైంది" అంది తల్లి.

